సాక్షి

# మెట్రో ఫేజ్-2పై చొరవ చూపండి: ఎంపీ చామల



సాక్షి, న్యూఢిల్లీ: హైదరాబాద్‌కు మెట్రో ఫేజ్–2 ప్రాజెక్టు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం లోక్‌సభలో రూల్ 377కింద ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 5 కారిడార్లను కవర్ చేసే హైదరాబాద్ మెట్రోరైల్ ఫేజ్–2 విస్తరణ ప్రతిపాదనను గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించిందని గుర్తు చేశారు. వీలైనంత త్వరగా ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

23/07/2025 | Hyderabad | Page : 2
Source : https://epaper.sakshi.com/